ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. బీర్కూర్. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, డోంగ్లీ, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి




# పరిశ్రమలకు వ్యతిరేకంగా సర్పంచుల ధ్వజం



- పరిశ్రమల స్వార్థంతో ప్రకృతి విషమయం
- రసాయన పరిశ్రమల వ్యతిరేకిస్తున్న శివారు ప్రజలు
- ఈ పరిశ్రమ అనుమతులలో పాపం ఎవరిది
- విష రసాయన పరిశ్రమలపై నియంత్రణ లేదా
- ఈ పరిశ్రమలను ఎత్తి వేసే వరకు పోరాటం ఆగదు
- జనవరి 7 నా జరిగిన ప్రజాసేకరణ తూతు మంత్రమేనా
- 8 గ్రామాల సర్పంచులు ఏకతాటిపైకి తీసుకొచ్చిన జాల సత్యం
- మా ప్రాణాలకు వెల కట్టలేరని హెచ్చరించిన జాల సత్యం



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 17**
**బిక్కనూరు (ప్రజా జ్యోతి)**

పోడు భూములకు, చెరువులోని చేపలకు వెలకట్టినట్టుగా మా మండల ప్రజల ప్రాణాలకు వెల కడతామంటే చూస్తూ ఊరుకోమని, ఎమ్మెస్ ఎన్ పరిశ్రమ మూసివేయాలని, ఫ్యూజన్ రసాయన పరిశ్రమ అనుమతులను రద్దు చేయాలని ఈ రసాయన పరిశ్రమల ద్వారా మండలం మరో బొల్లారం, బాచుపల్లి లాంటి రసాయన ఖర్మగారాలకు అడ్డాగా చేస్తామంటే చూస్తూ ఊరుకోమని కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం శివార్లలో గల ఎంఎస్ఎన్, ఫ్యూజన్ రసాయన పరిశ్రమల పై ఉక్కు పాదం మోపనున్నామని మంగళవారం


- మిగతా 2లో..


# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

– రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 17. (ప్రజాజ్యోతి)**
ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు– కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి


- మిగతా 2లో..





# కామారెడ్డికి పట్టిన శని షబ్బీర్ అలీ...!

## కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి



# దమ్ముంటే సిఎస్ఐ గ్రౌండ్‌కి చర్చకు రా...?

## ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకుల సవాల్



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి
దమ్ముంటే సిఎస్ఐ గ్రౌండ్ కు చర్చకు రా ? ఎవరు అవినీతికి పాల్పడ్డారు అనే విషయం తేల్చుకుందామని ఎమ్మెల్యే రమణారెడ్డికి సవాల్ విసిరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.


- మిగతా 2లో..

# గులాబీమయమైన బీర్కూర్..

## సర్పంచ్ అరిగే ధర్మతేజ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్, బాజిరెడ్డి జన్మదిన వేడుకలు..

**బాన్సువాడ బీర్కూర్ ఆర్ సి ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ ఆధ్వర్యంలో కామప్ప చౌరస్తా నుంచి గాంధీచౌక్ వరకు బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున్న ర్యాలీగా బయలుదేరారు.. అనంతరం గాంధీ చౌక్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.. అనంతరం గ్రామ సర్పంచ్ అరిగే ధర్మ తేజ మాట్లాడుతు.. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించి అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు..2028లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజల తీర్పు ద్వారా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జుబేర్, నార్ల



రత్నకుమార్, దుద్దాల అంజిరెడ్డి, గాండ్ల కృష్ణ, బీర్కూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ చీదరి బాలకృష్ణ, గొల్ల శివకుమార్, కుర్రి కృష్ణ, వార్డ్ మెంబర్ ఆకుల నవీన్, గాండ్ల సంతోష్, చామకూర రాజు, రామ్ సాని బుమ్మయ్య, మేకల రాములు, గొల్ల సాయిలు,మెక్కా రమేష్, దయాకర్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడు మృతి

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి):**



నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలోని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడు మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సిద్దిగారి భూమయ్య(75) అనే వ్యక్తికి 10.02.2025(మంగళవారం) మెదక్ నుంచి బోధన్ వైపు వెళ్తున్న కారు మాల్తుమ్మెద గేటు వద్ద టీవీఎస్‌ను ఢీకొనడంతో ప్రమాదానికి గురయ్యాడు.అతనిని చికిత్స నిమిత్తం మెదక్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా,డాక్టర్ల సూచన మేరకు హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.సోమవారం రాత్రి ఇంటికి తీసుకురాగా మంగళవారం ఉదయం మృతి చెందినట్లు కుమారుడు నరేష్ ఫిర్యాదులో పేర్కొన్నారు.కుమారుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతునికి ఒక కుమారుడు,ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

# జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

## కాంగ్రెస్ శ్రేణులకు నా రెడ్డి మోహన్ రెడ్డి పిలుపు

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి**

రాబోయే జెడ్పిటిసి, ఎంపిటీసీ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి రెండు దపలు ప్రజలు అధికారాన్ని ఇస్తే, కుటుంబ పాలనతో, తెలంగాణను దోచుకున్నారని పేర్కొన్నారు. నిధులు, నియామకాలు, ఉద్యోగాలంటు, ప్రజలకు అరిచేతిలో వైకుంఠం అని చూయించి, ఆనాటి దొరల పాలలను తిరిగి కొనసాగించారని, అక్రమ, దొరల అహంకార పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడారని, తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకున్న ప్రజలకు, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ పెంపు, పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో మేస్చార్జీలు పెంచి నాణ్యమైన



భోజనం అందిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని, ఇలాంటి కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒకరికి సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ శ్రేణులైన మనమందరం కృషి చేద్దామని పేర్కొన్నారు.

# విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గం ఎన్నిక

**రామారెడ్డి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)**



రామారెడ్డి మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యుల సమావేశంలో మంగళవారం పరాభవ నామ సంవత్సరానికి గాను సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా సుంకోజి గంగాధర్, ఉపాధ్యక్షుడు ఉప్పల రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వడ్ల వెంకటాచలం, సహాయ కార్యదర్శి కమ్మరి సంతోష్, కోశాధికారి వడ్ల స్వామి సలహాదారులుగా లక్ష్మీ రాజం, స్వామి, గాయత్రి ప్రసాద్, నారాయణ,రాజయ్య గార్లను ఏకగ్రీవంగా సంఘ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# సీఎం కప్ క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక




**రామారెడ్డి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని పోసాని పెట్ గ్రామానికి చెందిన క్రీడాకారులు ఇటీవల జరిగిన సీఎం కప్2025 లో భాగంగా 12 న ఇందిరా గాంధీ స్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి కోకో టోర్నమెంట్ లో జడ్.పి.హెచ్.ఎస్ పోసానిపేట్ పాఠశాల విద్యార్థినిలు ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతిభ కనబర్చిన 5 గురు విద్యార్థినిలు సిహెచ్. నిహారిక, ఎం. కృతిక, ఎం. రుచిత, ఎం అరుణ్య, సిహెచ్ లాస్య లు రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. అని పాఠశాల ఉపాధ్యాయులు కే. శ్రీనివాస్ పత్రిక ముఖంగా తెలిపారు. ఈ విద్యార్థులు ఈనెల 20 నుండి 23 వరకు నల్గొండ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు.అని వ్యాయామ ఉపాధ్యాయుడు నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలపై నైపుణ్యాన్ని అందించినందుకుగాను గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం, ఉప సర్పంచ్ గాంధ్ర అంజయ్య, వీడీసీ అధ్యక్షులు సాయిలు, తిరుపతి, రమేష్, తదితరులు క్రీడాకారులను పాఠశాల సిబ్బందిని అభినందించారు.

# మక్కజొన్న రైతుల బకాయిలు కోసం గాంధారిలో రైతుల ఆందోళన

## తక్షణమే విడుదల చేయాలి- సీపీఎం, గిరిజన సంఘం హెచ్చరిక

**గాంధారి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)**

మక్కజొన్న రైతుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గాంధారి మండల కేంద్రంలో రైతులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో సీపీఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం మక్కజొన్న పంటను కొనుగోలు చేసి మూడు నెలలు గడిచినా ఇప్పటికీ రైతులకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని వారు ఆరోపించారు. బకాయిల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్నా సరైన సమాధానం లభించడం లేదన్నారు. అప్పుల భారంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం వివాహాల సీజన్ కొనసాగుతుండగా డబ్బులు అందక కొందరు రైతులు పెళ్లిళ్లను వాయిదా వేసుకోవాల్సి వస్తోందని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం, అధికారులు తక్షణమే పట్టించుకుని రెండు రోజుల్లోపే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సవాయి రామ్ నాయక్, భీమా నాయక్, సక్రు నాయక్, బలి రామ్ నాయక్, శంకర్ నాయక్, ప్రకాష్, సాయిలు, జోర్మల్ తదితర రైతులు పాల్గొన్నారు.



# కేసీఆర్ జన్మదినాన దంపతుల రాజీనామా

**రాజంపేట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రానికి చెందిన కుంభాజీ నరేష్ చారి, ఆయన భార్య కుంభాజీ విశాల బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. గత 12 సంవత్సరాలుగా టీఆర్ఎస్ మరియు బీఆర్ఎస్ పార్టీలలో కార్యకర్తగా పనిచేశానని నరేష్ చారి తెలిపారు. గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో 3వ వార్డు సభ్యురాలిగా కుంభాజీ విశాల ఎన్నికైన విషయాన్ని గుర్తుచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అదే వార్డు జనరల్ రిజర్వేషన్‌గా మారడంతో తాను బీఆర్ఎస్ తరఫున పోటీ చేసినప్పటికీ తగినన్ని ఓట్లు రాకపోవడంతో నిరాశకు గురయ్యానని పేర్కొన్నారు. పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడం, కార్యక్రమాలపై ముందస్తు సమాచారం అందించకపోవడం వంటి అంశాలు కూడా తమ రాజీనామాకు కారణమయ్యాయని తెలిపారు. ఇది ఎవరి పట్లనైనా వ్యక్తిగత ద్వేషం వల్ల తీసుకున్న నిర్ణయం కాదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో దంపతులు ఇద్దరూ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17**

బీబీపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ మహామహుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా భారత రాష్ట్ర సమితి బీబీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమ కుమార్, మండల అధ్యక్షులు దేవుని పల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బత్తిని జనార్ధన్, దుంప భూమేష్, అరికల నందు, మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాగిరెడ్డిపేట్ లో ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు






**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక రాంప్రతాప్ థియేటర్ లో మండల పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సాధన జరిగిందని,తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని, ప్రజా రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని, దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నత వ్యక్తిగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు.సీఎంగా కేసీఆర్ 10 సంవత్సరాల పాటు పరిపాలించి దేశంలోని రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని అన్నారు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఆదర్శ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ చదువుతున్న 350 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు,సామాగ్రి వితరణ చేశారు.విద్యార్థులు చదువులో రాణించాలని,ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాదించాలని సూచించారు.అలాగే ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతి తరగతిలో అగ్రస్థానంలో ఉన్నవారికి బహుమతులు అందజేస్తానని,విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంగా చదివి తల్లితండ్రులతో పాటు పాఠశాలకు పేరు తీసుకోరావాలన్నారు.కళాశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు వితరణ సాయిబాబాకు కళాశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,గోపాల్ పెట్ గ్రామా సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,జానకంపల్లి మాజీ సర్పంచ్ సాయిలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పడమటి దుర్గేష్,హన్మంత్ రెడ్డి, దుర్గారెడ్డి,రాజిరెడ్డి,ఫరీద్,నారాయణ,బాబురావు,దుర్గయ్య,నరేష్,గోవింద్,బాల్ రాజ్,సిద్దిరాంరెడ్డి,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాసం పల్లి రైతు వేదికలో ఐదు రోజుల వార్డు సభ్యుల శిక్షణా శిబిరం

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 1యు ప్రజా జ్యోతి**
గ్రామాభివృద్ధికి పునాది -- 14 గ్రామపంచాయతీల 120 మంది సభ్యుల పాల్గొనడంకామారెడ్డి మండలంలోని క్యాసం పల్లి రైతు వేదికలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు సభ్యులకు ఐదు రోజుల పాటు నిర్వహించనున్న సమగ్ర శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ పరిపాలనలో పారదర్శకత, సమర్థత పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.మండలంలోని మొత్తం 14 గ్రామపంచాయతీలకు చెందిన సుమారు 120 మంది వార్డు సభ్యులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. గ్రామాభివృద్ధి కోసం కేటాయించే నిధుల వినియోగం, గ్రామ సభల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పన్నుల వసూళ్లు, గ్రామ స్థాయి మౌలిక వసతుల పరిరక్షణ వంటి అంశాలపై అధికారుల ద్వారా విస్తృత అవగాహన కల్పిస్తున్నారు.

బాధ్యతలు -- అధికారాలపై స్పష్టమైన దిశానిర్దేశం

కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులు తమ హక్కులు, బాధ్యతలు, చట్టపరమైన పరిమితులు, గ్రామపంచాయతీ ఆర్థిక వ్యవహారాల నిర్వహణ, లెక్కల పారదర్శకత వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన పొందేలా ప్రత్యేక సెషన్లు ఏర్పాటు చేశారు. ప్రజల సమస్యలను సమయానికి గుర్తించి, గ్రామసభల ద్వారా చర్చించి, పరిష్కార మార్గాలను అమలు చేయడం ఎలా అనే విషయాలపై ప్రాయోగిక శిక్షణ అందిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఎంపీడీవో ఎఫ్.సి. బారాని, ఎంపీఓ త్రివేడ్, ట్రైనర్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ సెక్రటరీలు స్రవంతి, కల్పన, లింగం, నాగరాణి తదితరులు హాజరై ప్రసంగించారు. గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలంటే ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు.



సర్పంచ్ అడపా శ్యామ్ పాల్గొనడం

ఈ శిక్షణా శిబిరంలో క్యాసం పల్లి గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ కూడా పాల్గొన్నారు. వార్డు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. నిధుల వినియోగంలో పారదర్శకత, ప్రజలతో నిరంతర సంప్రదింపులు, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

గ్రామాభివృద్ధికి దృఢమైన అడుగు

శిక్షణలో భాగంగా తాగునీటి సరఫరా వ్యవస్థ, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల సంరక్షణ, గ్రామ ఆస్తుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పిస్తున్నారు. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణ ద్వారా వార్డు సభ్యులు గ్రామ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గాంధారిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**గాంధారి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని గాంధారి మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, అభివృద్ధిలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని నాయకులు కొనియాడారు. సాగునీటి ప్రాజెక్టులు, రైతు సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా కార్యక్రమాలు రాష్ట్ర పురోగతికి దోహదపడ్డాయని పేర్కొన్నారు.మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ ఆరోగ్యంగా, దీర్ఘాయుష్మంతుడిగా ఉండాలని ఆకాంక్షించారు. పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా బీఆర్ఎస్ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు,మాజీ ఎంపిపి రాదా బలరాం నాయక్,మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## నేరల్ తాండలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**గాంధారి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని నేరల్ తాండ గ్రామ పంచాయతీలో మంగళవారం సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మొత్తం నాలుగురు లబ్ధిదారులకు రూ.2,06,000 విలువైన చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఉపశమనంగా నిలుస్తుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బస్సీ రవీందర్, మాజీ ఎంపీపీ దశరథ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు బస్సీ బంతియా, వార్డ్ సభ్యులు బస్సీ ఇందల్ సింగ్, బర్దావల్ చందు, ధరావత్ శీను తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగుజ్జుల్‌లో పంటల పరిశీలన... ఎరువుల దుకాణాల తనిఖీ

**గాంధారి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)**





గాంధారి మండలములోని పెద్దగుజ్జుల్ గ్రామంలో మంగళవారం రైతులతో కలిసి వరి మరియు వాడిపోయిన మొక్కజొన్న పంట పొలాలను సందర్శించినట్లు మండల వ్యవసాయ అధికారి రాజలింగం తెలిపారు. పంటల్లో కనిపించిన తెగుళ్లు, వ్యాధులను పరిశీలించి వాటి నివారణకు అవసరమైన నియంత్రణ చర్యలను రైతులకు సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.పంటల సంరక్షణలో రైతులు జాగ్రత్తలు పాటించాలని, ఎరువులు మరియు పురుగుమందులు సిఫారసు మేరకు ఉపయోగించాలని అవగాహన కల్పించినట్లు తెలిపారు.అనంతరం గాంధారిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియా నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించినట్లు చెప్పారు. ఎరువుల సరఫరా, నిల్వలు సక్రమంగా ఉంచాలని వ్యాపారులకు సూచించినట్లు వివరించారు. అలాగే ఎరువుల యాప్‌పై రైతులకు అవగాహన కల్పించి డిజిటల్ విధానంలో సమాచారం పొందేలా మార్గనిర్దేశం చేసినట్లు మండల వ్యవసాయ అధికారి రాజలింగం తెలిపారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు

**రామారెడ్డి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప్పల్వాయి గ్రామంలో ఘనంగా తెలంగాణ రథసారథి, తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72 వ జన్మదిన వేడుకలు ఘనంగా వరి పంట పొలంలో బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

## సిపి సాయి చైతన్య వెల్లడి

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 17 (ప్రజా జ్యోతి)**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 ప్రారంభమవుతుండగా సజావుగా శాంతియుతంగా నిర్వహించేందుకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (గతంలో సెక్షన్ 144) కింద నిషేధాజ్ఞలు జారీ చేసినట్లు పి సాయి చైతన్య వెల్లడించారు.ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు కమిషనరేట్ పరిధిలోని మొత్తం 58 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించబడతాయి.పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా క్రింది నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.

నిషేధిత వస్తువులతో పరీక్షా కేంద్రాల సమీపంలో సంచరించడం నిషేధం.పరీక్షా కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్



సెంటర్లు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ప్రతిరోజూ ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు మూసివేయాలని తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ప్రతిరోజూ ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు అమల్లో ఉంటాయని కమిషనర్ స్పష్టం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# శ్రీలొంక రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగింపు

## మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహణ -- వేలాదిగా తరలివచ్చిన భక్తులు



నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 17 (ప్రజా జ్యోతి)

సిరికొండ మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ లొంక రామలింగేశ్వర ఆలయంలో నిర్వహించిన మూడు రోజుల శివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా ముగిశాయి. ఆలయ ప్రాంగణం మూడు రోజుల పాటు భక్తులతో కిటకిటలాడగా, శివనామస్మరణతో మార్మోగింది.

ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రాత్రి జాగరణ, శివలింగానికి మహానైవేద్యాలు, హారతులు భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామ పరిసర ప్రాంతాలతో పాటు ఇతర మండలాలు, జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

ఈ సంవత్సరం నుంచి ప్రత్యేకంగా మూడు రోజుల పాటు అన్నసత్రం నిర్వహించినట్లు కమిటీ వెల్లడించింది. ఆదివారం, సోమవారం, మంగళవారం మూడు రోజుల వ్యవధిలో దాదాపు 43 క్వింటాళ్ల అన్నప్రసాదాన్ని భక్తులకు



పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తాగునీరు, కూర్చోవడానికి ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు వివరించారు.

శ్రీలొంక రామలింగేశ్వర జాతరకు సుమారు 40 నుండి 50 వేల మంది భక్తులు హాజరైనట్లు అంచనా వేశారు. ముఖ్యంగా మహాశివరాత్రి రోజున భక్తుల రద్దీ మరింత పెరిగిందని పేర్కొన్నారు. అయినప్పటికీ అన్నప్రసాదం పంపిణీ, దర్శన సౌకర్యాలు సజావుగా నిర్వహించగలిగామని కమిటీ తెలిపింది. ఉత్సవాల విజయవంత నిర్వహణలో పోలీస్ శాఖ భద్రతా ఏర్పాట్లు చేపట్టగా, వైద్య ఆరోగ్యశాఖ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసింది. విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా కల్పించగా, ఆర్టీసీ శాఖ అదనపు బస్సులు నడిపి భక్తులకు సౌకర్యం కల్పించింది. అన్ని శాఖల సమన్వయంతో ఉత్సవాలు విజయవంతంగా జరిగాయని కమిటీ సభ్యులు అభినందించారు.

మూడు రోజుల పాటు శివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, అద్భుతంగా నిర్వహించగలిగినందుకు స్వామివారికి మనసారా మ్రొక్కుకుంటున్నామని కమిటీ పేర్కొంది. సహకరించిన దాతలు, సేవాదారులు, గ్రామ ప్రజలు, వివిధ శాఖల అధికారులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# సోమ్లి సత్తి--సవాసత్తి మందిరంలో ఘనంగా బామన్ పండుగ

**గాంధారి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)**

లింగంపేట్ మండల కేంద్రంలోని నాగన్న బావి సమీపంలో ఉన్న లబనా దేవత సోమ్లి సత్తి--సవాసత్తి మందిరంలో మంగళవారం బామన్ పండుగను ఘనంగా నిర్వహించారు. కొండాపూర్ తాండకు చెందిన మంజ దౌలత్ రామ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.ఈ సందర్భంగా లబనా నాయకులు, యువకులు, మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి పండుగను నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. మొత్తం 14 మంది ఉపవాసం ఉండి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఒక్కపొద్దు విడిచారు.భోగ్ కార్యక్రమంలో భాగంగా అగ్ని గుండంలో ప్రసాదం, నెయ్యి సమర్పిస్తూ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సంప్రదాయ రీతిలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తాండ నాయకులు మంజ రాతిరామ్ నాయక్, దేవి సింగ్ నాయక్, కర్తర్ సింగ్, నారాయణ సింగ్, మంజ దౌలత్ రామ్, మంజ జీవన్



సింగ్, పెల్య ఛత్రు, మంజ సూరత్ రామ్ తదితరులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



# సీఎం కప్ క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక





**రామారెడ్డి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రం అన్నారం గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థినిలు జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానంలో ఫుట్బాల్ క్రీడలో ప్రతిభ కనబరిచినందుకుగాను ఎం. అక్షర, సిహెచ్. సంజన, బి. నిహారిక,టీ. వైష్ణవి,వి. పల్లవి, రణధీర్, లు ఆరుగురు క్రీడాకారులను రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది.అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్ తెలిపారు. సెలెక్ట్ అయిన విద్యార్థులు ఈనెల 20 నుండి 23 వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు అని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కె. చందు తెలిపారు.

# జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా బీసీ క్యాలెండర్ ఆవిష్కరణ



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 17.(ప్రజాజ్యోతి)**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జి జక్కుల సంతోష్ కుమార్ మాట్లాడుతూ... బీసీ వర్గాల సంక్షేమం కోసం సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రావణ్ గౌడ్, 4వ వార్డ్ కౌన్సిలర్ మంజుల శంకర్, 12వ వార్డు కౌన్సిలర్ ఎరుకల దశరథం, సోమర్యాగడి తండా సర్పంచ్ ప్రియాంక గణేష్, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు నీల సిద్ధిరాములు, ప్రముఖ పత్రికా రిపోర్టర్ నీల రవి, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సదాశివనగర్ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఉద్యమకారుడిగా పోరాటం చేసి తెలంగాణ తెచ్చిన ఘనత కేసిఆర్ పదేళ్లపాటు అధికారంలో ఉండి ముఖ్యమంత్రిగా తెలంగాణ ను అభివృద్ధి పథంలో నడిపించారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి గడపగడపకు చేరేలా కృషి చేసిన కేసీఆర్ ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి
### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

ప్రజజ్యోతి, నిజామాబాద్ టౌన్, ఫిబ్రవరి 17

ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ, ఇతర అంశాలపై సీ.ఈ.ఓ సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, 2002 వివరాలతో, ప్రస్తుత వివరాలు సరిపోలుస్తూ మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓ లు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తిరుగుతూ, ఈ ప్రక్రియను పూర్తి చేసేలా చూడాలన్నారు. రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకుని, మ్యాపింగ్ ప్రక్రియకు సహకారం అందించేలా కృషి చేయాలని అన్నారు. తప్పిదాలకు తావులేకుండా నిర్ణీత గడువులోగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేలా రోజువారీగా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, 2002 ఓటర్ లిస్టు ప్రకారం కొత్త ఓటర్ లిస్టు మ్యాపింగ్ త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల



నిర్వహణ నేపథ్యంలో కొంత జాప్యం జరిగిందని, ప్రస్తుతం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమావేశమై ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ పై సూచనలు చేశారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాలలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ చేసుకోని వారిని గుర్తిస్తూ, వెంటనే మ్యాపింగ్ పూర్తి చేసేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, కిరణ్మయి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామికి సింధూర పూజలు

**రామారెడ్డి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)**



రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసనపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం సింధూర పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పూజలు నిర్వహించి తదుపరి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయలో ఘనంగా కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలు

**ఇందల్వాయి, ఫిబ్రవరి 17,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కల్వకుంట చంద్రశేఖర రావు గారి 72వ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు అభిమానులు మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెసిఆర్ పుట్టినరోజు తో పాటు నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదినాన్ని కూడా పురస్కరించుకొని కార్యకర్తలు ఉమ్మడి వేడుకలు జరిపారు. అభిమానులు నాయకులు అనంతరం రాష్ట్ర నాయకులు పాశం కుమార్ మాట్లాడుతూ ఆయన చేసిన మంచి పనులు గుర్తు చేశారు. ఇల్లు లేని వారికి ఇల్లు డబుల్ బెడ్ రూమ్ రైతు భరోసా ఆసరా పింఛన్ లాంటివి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించిన కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జై కేసీఆర్ జై బాజిరెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలువెరీ దాస్, మాజీ ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, చింతల దాసు, ఉస్సేన్ నాయక్,పులి సాగర్, పులి శ్రీనివాస్,గాండ్ల శ్రీనివాస్, మహేష్, నగేష్, సతీష్, తోగారి కాశీరం, అనిల్ నాయక్ గణేష్ గంగాధర్ అశోక్ రవీందర్ అనంతరం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డిల బర్తే



**ధర్పల్లి :ఫిబ్రవరి /17 (ప్రజా జ్యోతి)**

ధర్పల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, రూరల్ మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ల జన్మదినం సందర్భంగా ఉదయం 9:30 గం లకు ధర్పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల యందు కేకును కట్ చేసి విద్యార్థులకు అరటి పండ్లను పంపిణీ చేసి ఘనంగా వారిద్దరి జన్మదిన వేడుకలు జరపడం జరిగిశీది ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు మండల స్థాయి నాయకులు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు ఈ వేడుకలో పాలుగొని విజయవంతంగా జరిపారు ఈ కార్యక్రమంలో ధర్పల్లి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హనుమంతు రెడ్డి, అబ్దుల్ మాజీద్, ఎస్పీ మహిపాల్, బేలియా తండ రాజేష్, కొట్టాల గంగారెడ్డి, సితాయి పేట సర్పంచ్ భూమేష్, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ డేలో ప్రతిభ చాటిన నిజామాబాద్ విద్యార్థులు

### మార్చ్ ఫాస్ట్ లో ప్రథమ బహుమతి అభినందించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి






**ప్రజజ్యోతి, నిజామాబాద్ టౌన్, ఫిబ్రవరి 17**

ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు రాష్ట్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని దోమలగూడలో గల ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ డేలో నిజామాబాద్ జిల్లా చిన్నారులు తమ ప్రతిభను చాటుకున్నారు. స్పోర్ట్స్ డే మార్చ్ ఫాస్ట్ లో అగ్రస్థానంలో నిలిచి మొదటి బహుమతిని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి చిన్నారులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ డే లో పాల్గొనేందుకు నిజామాబాద్ జిల్లా నుండి తరలివెళ్లిన 35 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలు మార్చ్ ఫాస్ట్ లో ప్రతిభను ప్రదర్శించి ప్రథమ బహుమతి దక్కించుకోవడం ఎంతో గొప్ప విషయం అని, జిల్లాకు ఇది గర్వకారణం అని కలెక్టర్ హర్షం వెలిబుచ్చారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ

**రెంజల్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి ):**

రేంజల్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ పాఠశాలను మంగళవారం రోజున మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో గల రికార్డులను తనిఖీ చేసి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ప్రధానోపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వంటశాలలో గల సరుకులను పరిశీలించి మెను ప్రకారం పిల్లలకు నాన్నమైన భోజనాన్ని భోజనాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి జైలు శిక్ష

**ఇందల్వాయి, ఫిబ్రవరి 17,( ప్రజాజ్యోతి న్యూస్ ):**

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఇందల్వాయి పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. రెండు రోజుల క్రితం మండల పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి నిజామాబాద్ కోర్ట్ లో జైలు శిక్ష విధించినట్లు ఎస్సై జి. సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందల్వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామానికి చెందిన చెన్న తిరుపతిరావు (34), తండ్రి లక్ష్మయ్య మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుపడ్డాడు. మంగళవారం నిందితుడిని నిజామాబాద్ లోని స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ( ఎక్సైజ్ కోర్ట్) అహమ్మద్ మోహినుద్దీన్ గారి ఎదుట హాజరుపరచగా న్యాయమూర్తి అతనికి 7 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన మరో ఇద్దరికి కోర్ట్ 10,000/- రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై జి.సందీప్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు.

